COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,
తేది : 24 మే, 2022.

## అంబేద్కర్ కోనసీమ పేరును వివాదాస్పదం చెయ్యొద్దు
## హింసాత్మక ఘటనలకు సిపిఐ(యం) ఖండన

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పేరును వివాదాస్పదం చేస్తూ హింసాత్మక ఘటనలు జరగడం పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. జిల్లాల పునర్విభజన సందర్భంగా అనేక జిల్లాలకు స్వాతంత్ర్య సమరయోధులు లేదా ప్రముఖ వ్యక్తుల పేర్లు పెట్టారు. కానీ కోనసీమ జిల్లాకు తదనంతరం అంబేద్కర్ నామకరణం చేశారు. బిజెపి మినహా సిపిఐ(యం)తో సహా అన్ని రాజకీయ పార్టీలు అంబేద్కర్ పేరు పెట్టడాన్ని బలపర్చాయి. దీనిపై కొన్ని స్వార్థపర శక్తులు ప్రజల్లో విద్వేశాలు రగిల్చి వివాదం చేయడాన్ని సిపిఐ(యం) ఖండిస్తున్నది. ఈ పరిణామాన్ని నివారించేందుకు ప్రభుత్వం మరింత అప్రమత్తంగా వ్యవహరించి ఉండాల్సింది. కోనసీమ జిల్లా ప్రజలందరిదీ. అంబేద్కర్ ప్రజలందరివాడు. ఇతర జిల్లాలకు పెట్టిన పేర్లు స్వీకరించినట్లుగానే అంబేద్కర్ పేరును కూడా స్వీకరించాలి. విద్వేశాలు రగిల్చే వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిపిఐ(యం) విజ్ఞప్తి చేసింది. దీనిపై అన్ని రాజకీయ పార్టీలు తమ వైఖరిని వెల్లడించాలని సిపిఐ(యం) కోరుతున్నది. అమలాపురంలో శాంతి సామరస్య వాతావరణాన్ని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరింది.

(వి.శ్రీనివాసరావు)
రాష్ట్ర కార్యదర్శి